ప్రజాశక్తి
మంగళవారం 21 మార్చి 2023
5
కర్నూలు





అభినందన సభలో మాట్లాడుతున్న పత్తి ఓబులయ్య

జలం..గరళం...

- నిబంధనలకు నీళ్లొదిలి నీటి వ్యాపారం - ప్రశ్నార్థకంగా ప్రజల ఆరోగ్యం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఆరోగ్యం పేరిట జనుల గొంతులో గరళం నింపేస్తున్నారు. నిబంధనలకు నీళ్లొదిలిన నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకప్పుడు బావులు, చెరువులు, నదుల్లో నీటిని తాగటానికి వినియోగించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేవారు. ప్రస్తుతం కాలం మారి మినరల్ వాటర్ పేరుతో నీటి అక్రమాలు కనీవినీ ఎరుగని రీతిలో ఊపందుకున్నాయి. ప్రైవేటు కేంద్రాల నిర్వాహకులు శుద్ధి నీటి పేరుతో కాసుల వేటలో నిమగ్నమయ్యారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది....

మంచినీటి విక్రయాలపై కేంద్రం పలు నిబంధనలు విధించింది. పంచాయతీ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ఎంఎస్ఎంఈ సంస్థగా రిజిస్టర్ చేసుకోవాలి. వివిధ శాఖల అనుమతులు తప్ప నిసరిగా ఉండాలి. ఆ తర్వాత శుద్ధి చేసి అధికారికంగా విక్రయించాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా జరుగుతోంది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో కేవలం పదుల సంఖ్యలో నీటి శుద్ధి కేంద్రాలకు అనుమతులు ఉన్నాయి. అనధికారికంగా వేలాది మంది ఈ వ్యాపారం చేస్తు న్నారు. ఇంట్లోనే బోర్డు వేయించి ఆర్ఓ యంత్రం ఏర్పాటు చేసుకుని విడిగా విక్రయాలు చేస్తున్నారు. ఇలాంటివి మూడు వేలకు పైగా ఉంటాయని అంచనా, అయినా ఎక్కడా తనిఖీలు కనిపించడం లేదు. ఎలాంటి అనుమతుల్లేకుండా యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏటా రూ.100 కోట్లకు పైగా మంచి నీటి వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. ఒక్క కర్నూలు నగర పరిధిలో ఏటా రూ.20 కోట్లకు పైగా శుద్ధ జలం పేరుతో విక్రయాలు సాగుతున్నాయి. చాలా చోట్ల అనుమతులు తీసుకోకుండానే ఇష్టానుసారంగా నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇది గ్రామాలకూ విస్తరించింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో బోర్లు వేసి పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండానే డబ్బాల్లో నింపి అమ్మేస్తున్నారు. 20 లీటర్ల డబ్బాకు రూ.10 నుంచి రూ. 30 వరకు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ శాఖ అధికారులు పట్టించుకోడం లేదు. బహిరంగంగా బోర్డులు పెట్టి మరీ అమ్మకాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు ఒకటి, రెండు శాఖల నుంచి అనుమతులు తీసుకుంటున్నారు. వాస్తవానికి అలా చేసినవారి వివరాలను మిగిలిన శాఖలకు అందించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.



భవిష్యత్తులో మరింత ఘనంగా బాలోత్సవం

- అభినందన సభలో వక్తలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాబోయే కాలంలో మరింత ఘనంగా బాలోత్సవం నిర్వహించాలని, ఆ సత్తా నిర్వహణ కమిటీకి ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. బాలోత్సవం అభినందన సభను కర్నూలు రవీంద్ర పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు పివిబి సుబ్బయ్య మాట్లాడుతూ కార్యక్రమం జరిగిన రెండు రోజులు తాను కూడా ఆనందంగా గడిపానన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ఆ కార్యక్రమం ద్వారా విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ బాలల చేత ఉత్సవం నిర్వహించడం ఒక మంచి కార్యక్రమమని, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బాలోత్సవం కార్యదర్శి జెఎన్ శేషయ్య మాట్లాడుతూ బాలోత్సవంలో 60 విద్యాసంస్థల నుండి 2వేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. రాబోయే కాలంలో మరింత ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థల వైస్ చైర్మన్ జి.వంశీ, మాంటిసోరి ఇండస్ పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, మధుసూదన్, బాలోత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అభినందన సభలో మాట్లాడుతున్న పిబివి.సుబ్బయ్య

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

- డిఆర్ఒ నాగేశ్వరరావు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించి అర్జీదారులకు ఊరట కలిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, అనురాధ, రమ తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. డిఆర్ఒ మాట్లాడుతూ స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఎకు వెళ్లకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల లెక్కింపును కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అధికారుల సమన్వయంతో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించామన్నారు. అందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అప్పలకొండ, జెడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వర్క్ టు రూల్ ఉద్యమం

- అమరావతి జెఎసి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు మంగళవారం నుండి వర్క్ టు రూల్ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతారని ఎపిజెఎసి అమరావతి జిల్లా చైర్మన్ గిరికుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కెవై.కృష్ణ, ప్రభుత్వం నుండి ఉద్యోగ, ఉపాధ్య, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగు ఉద్యోగులకు సంబందించిన ఆర్థిక, ఆర్థికేతర సమస్యల సాధనకు ఈ ఉద్యమం చేపట్టామన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కొనసాగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం పై ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేంతవరకు ఈ ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శిలు నాగరాజు, వెంకటేశ్వర్‌రెడ్డి, శోభ సువర్ణమ్మ, ఎవి రెడ్డి, శ్రీనివాసులు, డాక్టర్ ఎ.లక్ష్మణ్ , ఇతర నాయకులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న జెఎసి నాయకులు

అంగన్వాడీలపై నిర్బంధం తగదు

- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడీలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడం సరైనది కాదని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి నిర్మల, సిఐటియు జిల్లా నాయకులు ఎం. గోపాల్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా చేశారు. పి నిర్మల, ఎం. గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఎవరైనా తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తే వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారన్నారు. అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదని డిమాండ్ చేశారు. జీతాలు పెంచకపోయినప్పటికీ యాప్‌లలో వివరాల నమోదు పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మరోపక్క అధికార పార్టీ నేతల వేధింపులు కూడా ఇటీవల కాలంలో పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఓర్వకల్ మండల సిఐటియు నాయకులు శ్రీధర్ , ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రమీజాబీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పుష్ప, ఉమా, సువర్ణ, బండి విజయ కుమారి, టి.విజయలక్ష్మి, సునీత భాయ్, ఐ.విజయ, మంజుల, రమీజాబీ , ఈ ధర్నాకు నాయకత్వం వహించారు.

తుగ్గలి : అంగన్వాడి వర్కర్ల,ఆయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు ఆయాలు తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అంగన్వాడి వర్కర్లు సంఘం నాయకులు కాంతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కస్తూరిబాయి, చిట్టెమ్మ, అరంజ్యోతి, సుగుణమ్మ, మనోహరమ్మ, మాధవి, పార్వతితో పాటు వివిధ గ్రామాలకు వచ్చిన అంగన్వాడీలు పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మద్దతు తెలిపారు.

కోడుమూరు : అక్రమ అరెస్టులకు నిరసనగా కోడుమూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిరసన తెలిపారు. మండల కార్యదర్శి వీరన్న అధ్యక్షతన జరిగిన నిరసనలో సిఐటియు మండల కార్యదర్శి గఫూర్‌మియ్యా మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తుగా తెలియజేసి ధర్నా చేయాలని పూనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కౌతాళం వెంకటేశ్వర్లు, అంగన్వాడీ లీడర్లు అరుణ, రజియా, హైమావతి , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ : అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శాంతియుతంగా విజయవాడలో నిరసన తెలుపడానికి వెళ్లిన అంగన్వాడీలను రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో కిందకి దింపేయడం, వందలాది మందిని గృహనిర్బంధంలో ఉంచడం, అరెస్టు చేసి రాత్రంతా పబ్లిక్ ప్రదేశాల్లో నిర్బంధిం చడం అవివేకపూరిత చర్య అని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు అన్నారు. ఈ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటన పేర్కొన్నారు.



కర్నూలులో మాట్లాడుతున్న నాయకులు



కోడుమూరులో...



హైవేలో ప్రమాదాలను నివారించాలి

ఎంతమంది చనిపోతే అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందిస్తారు?

ఫ్లైఓవర్ బ్రిడ్జికిరువైపులా సర్వీసు రోడ్లు, ఫుత్ పాతులు,కాల్వలు లేవు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాంతరం ప్రమాదాలు పెరిగాయని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి అన్నారు. బళ్లారి చౌరస్తా నుండి స్టాంటన్ పురం వరకు ప్రమా దాలకు గురై అనేకమంది మరణిస్తున్నారన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ రోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, సోమవారం వి ఆర్ కాలనీ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రమాదానికి గురై ఒక వ్యక్తి మరణించాడన్నారు. సోమవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటిస్తుండగానే ఈ మరణ వార్త తెలియడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎం.నాగరాజు, పి.ఇక్బాల్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఫ్లైఓవర్ బ్రిడ్జికిరువైపులా సర్వీస్ రోడ్లు, ఫుట్ పాత్, కాలువలు నిర్మించలేదని విమర్శించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఐదేళ్ల క్రితం ప్రారంభించినప్పటికీ ఇంతవరకు ఫ్లైఓవర్ బ్రిడ్జికిరువైపులా సక్రమంగా సర్వీస్ రోడ్లు వేయనందున ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. బ్రిడ్జి కింద ట్రాఫిక్ డివైడర్, ప్రమాద సూచికలు, ట్రాఫిక్ నిబంధనల గీతలు గుర్తులుగాని వేయలేదన్నారు. ఇంకా ఎంతమంది చనిపోవాలని ప్రశ్నించారు. వెంటనే ప్రజా ప్రతి నిధులు ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతంలో పర్యటించి నిబంధనల ప్రకా రం సర్వీస్ రోడ్లు, ఫుట్పాతులు, కాలువలు నిర్మించేందుకు కృషి చేయా లన్నారు.

కస్తూరిబాకు దరఖాస్తులు ఆహ్వానం : ఎంఇఓ

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోని కస్తూరిబా పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి గాను 6వతరగతిలో ,7,8 తరగతులలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఓ జ్యోతి కోరారు. ఈ నెల 27 వరకు గడువు ఉందని బాలికలు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

అనాథలకు, అభాగ్యులకు ఉచిత విద్యకు దరఖాస్తులు

ప్రజాశక్తి-సి బెళగల్ : మండలంలో ఎవరైనా తల్లిదండ్రులు కోల్పోయిన అనాథలు, లేదా తల్లిదండ్రులలో ఒకరు కోల్పోయిన అభాగ్యులకు ఉచిత విద్యకై దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ రాముడు సోమవారం మీడియాలో పేర్కొన్నారు. ఒకటి నుండి ఇంటర్ వరకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం విద్యానందిస్తుందని వచ్చే నెల 5 వరకు ఆఖరి తేదీ అన్నారు. అలాగే 7 నుండి 10 వరకు ఇంటర్వూలు ఉంటాయని, ఈ సౌలభ్యం ఏలూరు జిల్లా అగిరిపల్లిలో (హీల్స్)ను ఏర్పాటు చేసిందని, సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అక్రమ తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

శకునాల గ్రామ సచివాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆలయ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం శకునాల గ్రామస్తులు చంద్రబాబు నాయుడు చాంద్ బాషా, శివారెడ్డి, శివుడు, సుబ్బయ్య మదన్, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, మల్లమ్మ, రమాదేవి , సరస్వతి డిమాండ్ చేశారు. సోమవారం శకునాల గ్రామ సచివాలయం వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ శకునాల సర్వేనెంబర్ 155 - 163 లో 18 ఎకరాల శ్రీ కాశీ రామేశ్వర స్వామి భూముల్లో కాంట్రాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, శివానందరెడ్డి, మేఘనాథ్ రెడ్డి కర్నూలు శివారెడ్డి, బీరం పుల్లారెడ్డిలు అక్రమంగా వెంచర్లకు, రోడ్లకు మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోకుండా వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న దేవదాయ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు ఏదేచ్ఛగా మట్టిని తవ్వి సోలార్ పరిశ్రమకు , వెంచర్లకు రోడ్లకు అమ్ముతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు గ్రామస్తులు గ్రామ మండల అధికారులకు కలెక్టర్‌కు విన్నవించినా కలెక్టర్ దేవాదాయశాఖ అధికారులను ఆదేశించినా పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. 18 ఎకరాల భూమిని సంవత్సరం కాలంలో పది అడుగులకు పైగానే తవ్వేశారంటే ప్రజాధనాన్ని ఏ విధంగా కొల్లగొట్టారో అర్థమవుతుందని అన్నారు. గతంలో ఆ భూములను సాగు చేసి వచ్చిన డబ్బుతో ఆలయ దూపదీపనైవేద్యాలకు, ఇతర ఖర్చులకు ఉపయోగించే వారని, అలాంటి భూములను సాగుకు పనికి రాకుండా భారీ గోతులు తవ్వారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ మట్టిని తవ్వేసిన కాంట్రాక్టర్ల పైన , పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారుల పైన చర్యలు తీసుకుని ఆ భూములను సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సచివాలయాధికారికి వినతి పత్రం అందజేశారు.



శకునాల సచివాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

సమస్యల పరిష్కారానికే స్పందన : కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో సోమవారం స్పందన నిర్వహించారు. ఇందులో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందులో ప్రధానంగా కొత్తపేట వాస్తవ్యులైన శ్రీధర్ తమ గృహ సమీపాన ఉన్న రోడ్డు ఆక్రమణకు గురి అయినందువలన దానిపై తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. రామప్రియ నగర్‌కు చెందిన జ్ఞానప్రసన్న తమ వీధిలో తాగునీటి సరఫరా సక్రమముగా లేనందున ఇబ్బంది పడుతున్నామన్నారు. వీలైనంత త్వరిత గతిన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.బుధవరపేట నివాసితులైన మన్సూర్, ఇతరులు తమ వార్డులో గల మదర్సా ఎదురుగా ఉన్న వీధిలో ఉన్న తమ నివాసిత ప్రాంతాలకు తాగు నీరు అరకొరగా సరఫరా అవుతుందన్నారు. దీని వల్ల తమ వీధి వారందరూ నీటి ఎద్దడిని అనుభవిస్తున్నారని, అందువలన వీలైనంత త్వరగా తగు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు దారులు కొందరు తెలిపారు. ఆయా కాలనీల నుంచి వచ్చిన వినతులను స్వీకరించిన కమిషనర్ వీలయినంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్పందన కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ తోపాటు ఎస్ఇ శేషసాయి, ఇంచార్జీ సిటీ ప్లానర్ మోహన్ కుమార్ , మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఒ జునీద్, ఇతర సిబ్బందిఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



స్పందనలో కమిషనర్‌కు సమస్యలను వివరిస్తున్న ఫిర్యాదు దారులు

యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్.మారెప్ప

ప్రజాశక్తి-గూడూరు



యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్. మారెప్ప సోమవారం కర్నూలు కార్మిక కర్షక భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం కార్యక్రమం చేపట్టారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మారెప్ప మాట్లాడుతూ యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఇది రెండోసారి నన్ను ఎన్నుకున్నారని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారని , యుటిఎఫ్ తరపున ఉపాధ్యాయుల తరపున వారి కోసం పోరాటం చేస్తానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పురాలోచించాలని, తరగతుల విలీనాన్ని రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలన్నారు. 12వ పిఆర్‌సి నియమించి ఐఆర్ ను ప్రకటించాలని, పెండింగులో ఉన్న డిఎలనుమంజూరు చేయాలని, ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని, లేని పక్షంలో యుటిఎఫ్ తరపున ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో వక్తలు

క్రిష్ణగిరి- ప్రజాశక్తి క్రిష్ణగిరి మండలం కోయిల కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా క్రిష్ణగిరి మండల అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదన్నారు. విద్యను నిర్లక్ష్యం చేయకుండా మంచి నడవడికతో ఎదగాలని, ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రావతి , ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం , కోయిలకొండ ఎంపిటిసి కృష్ణయ్య, వైసిపి నాయకులు గోవిందరాజులు, శంకరయ్య, సంజీవుడు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంగాటి వెంకటరామిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-సి బెళగల్ : ఐదు నిమిషాల్లో గమ్యం చేరాల్సింది.. ఇంతలో బైకు మీద నుండి కిందపడి ఓ మహిళ మృతిచెందారు. సి బెళగల్‌కు చెందిన వడ్డే మహేశ్వరి (30) భర్తపెద్ద సంటెన్న దంపతులు సోమవారం వెంకాయ పల్లెలో శుభాకార్యం ముగించుకొని సిబెళగల్‌కు బైక్ పై వస్తున్నారు. సి బెళగల్ కు మూడు కిలోమీటర్ దూరంలో బైక్ మీద ఉన్న మహేశ్వరి ఆదమరచి కింద పడి పోయింది. తీవ్ర రక్త గాయమైంది. ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేక పోయింది. ఆమెకు ముగ్గురు సంతానం ఉన్నారు. కేసును ఎస్ఐ పీరయ్య దర్యాప్తు చేస్తున్నారు.

స్పందనకు మూడు వినతులు

బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో చేపట్టిన స్పందనకు మూడు వినతులు వచ్చాయని తహసీల్దార్ శివశంకర్ నాయక్ తెలిపారు. ఇళ్ల స్థలాలకు ప్రొబేషన్ ఇవ్వాలని అర్జీలు ఇచ్చుఇచ్చారని స్పందనలో వచ్చిన ప్రతి వినతికి పరిష్కరించాలని సంబంధించిన సిబ్బందిని ఆదేశించారు. రెవిన్యూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా..?

- అంగన్వాడీ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ

సమస్యలను పరిష్కరించమని అడిగితే అక్రమ అరెస్టులకు పాల్పడడం దారుణమని అంగన్వాడీ యూనియన్ నాయకులు మండిపడ్డారు. సోమవారం చలో అసెంబ్లీకి వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. యూనియన్ నాయకులు సరోజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పత్తికొండ ప్రాజెక్టు అధ్యక్షులు ఎస్.జ్యోతిలక్ష్మి, వెంకట లక్ష్మీ మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీల పోరాటాన్ని పోలీసు దాడులతో, అక్రమ అరెస్టులతో అణచి వేయడం ప్రజా ప్రభుత్వం చేసే పని కాదని తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేవని చెప్పారు. అంగన్వాడీ యూనియన్‌తో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైసిపి అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే ఎక్కువగా వేతనాలు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి హామీఇచ్చారని తెలిపారు. అంగన్వాడీలు ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఓట్లు వేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఒక వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి అంగన్వాడీలకు సంక్షేమ పథకాలను దూరం చేశారని విమర్శించారు. రకరకాల యాప్‌లతో అంగన్వాడీలపై పనిభారం పెంచి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. జిఒ 1ని తీసుకొచ్చి ప్రజల నిరసన హక్కును హరిస్తున్నారని చెప్పారు. అంగన్వాడీలను దేశద్రోహుల్లాగా రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో అరెస్టులు చేసి రాత్రి కూడా వదలకుండా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు.



దేవనకొండలో ఆందోళన నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

అనంతరం తహశీల్దార్ సుదర్శనంకు వినతి పత్రం అందజేశారు. వరలక్ష్మి, మంగమ్మ, సరస్వతి, హుస్సేనమ్మ, లక్ష్మీదేవి, భార్గవి, జానకి, వనిత, ప్యారీబీ పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలోని అంగన్వాడీలు తహశీల్దార్ అన్వర్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పర్మిల, లక్ష్మిదేవి ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. సరస్వతి, మంజమ్మ, ఈరమ్మ, మేనకరాణి, లక్ష్మిదేవి, ఐరావతమ్మ, రాధ, సావిత్రి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. తహశీల్దార్ జయన్నకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ రాముడు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధనమ్మ, నాయకులు నాగేశ్వరమ్మ, పద్మ, విశాలాక్షి, ఫాతిమా, లత, శైలజ, అరుణ, ప్రభావతి, నూర్జహాన్, బంగారమ్మ, పార్వతి, రాగమ్మ, జయమ్మ, శంషాబాద్ బేగం, సిఐటియు నాయకులు రాజు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని


వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

స్పందన కార్యక్రమంలో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల లబ్ధిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవస్థ పట్ల నమ్మకం కలిగేలా స్పందన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. బాధితులు అడిగిన సమస్యకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరిస్తే బియాండ్ ఎస్ఎల్ఎ అర్జీలు ఉండవన్నారు. అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్య పరిష్కారం తమ పరిధిలో అవుతుందా లేదా స్పష్టంగా అర్జీదారునికి అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. పరిపాలన అధికారి గోవింద్ సింగ్, డిఎల్‌పిఒ నూర్జహాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మున్సిపల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, సీనియర్ సహాయకులు రామయ్య పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


రోడ్లను పరిశీలిస్తున్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

వట్టణాభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి మిలటరీ కాలనీ వరకు బిటి రోడ్డు పనులను పరిశీలించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, డిఇఇ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కౌన్సిలర్లు ఇస్సాక్, అమాన్ పాల్గొన్నారు.

24న కోసిగి పంచాయతీ వేలం పాటలు

- సర్పంచి అయ్యమ్మ

ప్రజాశక్తి - కోసిగి రూరల్



కోసిగి మేజర్ పంచాయతీకి సంబంధించి 2023-24 సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటలు ఈనెల 24న 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సర్పంచి అయ్యమ్మ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడారు. పంచాయతీ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట పాడి దక్కించుకున్నవారు ఒకేసారి మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. మిగతా వివరాలు పంచాయతీ పనివేళల్లో తెలుసుకోవాలన్నారు. వారపు సంత మార్కెట్‌కు వేలం పాడేవారు డిపాజిట్ రూ.50 వేలు, రూ.2 లక్ష ఆస్తి సర్టిఫికెట్ పెట్టాలని తెలిపారు. బండిమెట్టకు రూ.50 వేలు, రూ.2 లక్షల ఆస్తి సర్టిఫికెట్, రహదారి రుసుంకు రూ.5 వేలు డిపాజిట్, రూ.25 వేల ఆస్తి సర్టిఫికెట్ పెట్టాలని చెప్పారు. చిన్న కమేలాకు రూ.5 వేలు డిపాజిట్, రూ.25 వేల ఆస్తి సర్టిఫికెట్, పెద్ద కమేలాకు రూ.5 వేలు డిపాజిట్, రూ.25 వేల ఆస్తి సర్టిఫికెట్ పెట్టాల్సి ఉంటుందని తెలిపారు. అల్లర్లు జరగకుండా ఎస్ఐ రాజా రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అక్రమ సిలిండర్లు స్వాధీనం

ప్రజాశక్తి - హోళగుంద

అక్రమంగా నిల్వ ఉంచిన 30 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు ఇన్‌ఛార్జీ డిఎస్ఒ రఘువీర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్రమంగా అధిక ధరలకు అమ్మకాల జరుపుతున్న నగేష్ అనే వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి జెసి కోర్టుకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ రామాంజనేయులు, హోళగుంద తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఆర్ఐ డినోజ్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు సహకారం

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గంలో క్రీడాకారులకు తన వంతు సహాయ, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ తెలిపారు. సోమవారం ఆదోనిలో ఆర్ఆర్ఆర్ క్రికెట్ టీంకు మొదటి బహుమతి మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉగాది పండగ సందర్భంగా పట్టణంలోని జీవేశ్వర గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోందన్నారు. ముందస్తుగా టీం సభ్యులకు మొదటి బహుమతిగా రూ.10,116 ఇస్తామని చెప్పిన మేరకు ఇచ్చామన్నారు. క్రీడా నైపుణ్యం కలిగి ప్రతిభను చాటుకునేందుకు టోర్నమెంట్లు దోహదపడతాయని తెలిపారు. నియోజకవర్గాల స్థాయిలో ప్రభుత్వమే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వి.ఎం.గోపాల్ ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

స్థానిక ఎఫ్ఆర్ హైస్కూల్‌లో టాటా కంపెనీ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను సోమవారం కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప, కంపెనీ ప్రతినిధి గురు ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించడం వల్ల వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో విజేతలైన 9వ తరగతి విద్యార్థులు రిషికేష్, నందకుమార్, సానియా, సోమేష్, రాజాకిశోర్‌కు మెరిట్ సర్టిఫికెట్ పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు వివిధ రకాల వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవలాని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

- యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటాలకు సిద్ధం కావాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున తెలిపారు. యుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ కమిటీలో ఆదోనికి చెందిన మల్లికార్జున జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆయన ఆదోనిలో విలేకరులతో మాట్లాడారు. సిపిఎస్ రద్దు కోసం నిరంతర పోరాటం సాగిస్తామని తెలిపారు. యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు సునీల్ రాజ్ కుమార్, గౌరవాధ్యక్షులు గిరిబాబు, సభ్యులు మల్లికార్జునకు అభినందనలు తెలిపారు.


కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న ఈరన్న

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సిఐటియు సీనియర్ నాయకులు మహానందరెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

కేరళ తరహా గ్రానైట్, టైల్స్, ట్రాన్స్‌పోర్టు లోడింగ్, అన్ లోడింగ్ హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు బి.మహానంద రెడ్డి, పి.ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో చిన్న నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపు కార్డు అందించి ఇఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పిఎస్.గోపాల్, అధ్యక్షులుగా చిన్న నాగరాజు, కార్యదర్శిగా తాయన్న, ఉపాధ్యక్షులుగా పెద్ద నాగరాజు, నరసన్న, ఈరన్న, యు.నాగేష్, సహాయ కార్యదర్శులుగా జైపాల్, నాగరాజు, వి.ప్రసాద్, పి.ఎల్లప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మున్సిపల్ టెండర్ల వేలం మళ్లీ వాయిదా

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని మున్సిపాలిటీ టెండర్ల వేలం మళ్లీ వాయిదా పడింది. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ మార్కెట్ వేలం టెండర్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. వేలంలో పాల్గొనే వారు హాజరయినా సర్కారు వారి పాటకు నిర్ణయించిన మొత్తానికి లోబడే వేలం ఉండడంతో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మరోసారి ఈనెల 25కు వాయిదా వేశారు. ఫిబ్రవరి 23న మున్సిపల్ మార్కెట్‌కు వేలం నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కొందరు డిపాజిట్ కూడా చెల్లించారు. అనివార్య కారణాల వల్ల వేలం వాయిదా పడింది. అన్నీ ఉన్నా వేలం నిర్వహణ సజావుగా జరుగుతుందన్న నేపథ్యంలోనే కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో చేసేదేమీ లేక వాయిదా వేశామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదోనిలోని పెద్ద మార్కెట్ పరిధిలో రోడ్డు మార్జిన్, కూరగాయల మార్కెట్ నుంచి సుంకం వసూలు కోసం రూ.60 లక్షలు నిర్ణయించారు. ఇదే మార్కెటు గతేడాది రూ.72 లక్షలకు కాంట్రాక్టర్ జైపాల్ దక్కించుకున్నారు. ప్రస్తుతం లారీల నుంచి సుంకం వసూలు చేయరాదని, మార్కెట్ యార్డులో కూరగాయల వేలం నిర్వహణ కాంట్రాకర్‌కు సంబంధం లేదని అధికారులు నిబంధన పెట్టడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. పశువుల సంత గతేడాది రూ.17 లక్షలకు కాంట్రాక్టర్ దుర్గప్ప దక్కించుకున్నారు. ప్రస్తుతం రూ.15 లక్షలు సర్కారి వారి పాట ఉన్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ ముందుకు రాక మెలిక పెట్టారు. సంత నిర్వహణకు స్థలం లేదని ప్రయివేట్ స్థలం అద్దె భారం పడడంతో మొగ్గు చూపలేక పోతున్నట్లు తెలిసింది. జీవాల సంత, చిన్న కమేళా గతేడాది రూ.6.45 లక్షలు ఉండగా, రూ.6 లక్షలకు తగ్గించారు. తగ్గించాలని కాంట్రాక్టర్లు కోరడంతో చేసేదేమీ లేక అధికారులు వాయిదా వేశారు. ఈనెల 25న టెండర్ బాక్స్ ఏర్పాటు చేస్తామని కోట్ ఎక్కువ చేసిన వారికి బాధ్యతలు అప్పగిస్తామని కమిషనర్ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31 వరకు సుంకం వసూలు చేసుకునే బాధ్యత కాంట్రాక్టర్‌కు ఉంటుందని కమిషనర్ చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ అస్లాం బాష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సూరిబాబు, శ్రీనివాసులు, లవ కుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.


వేలం పాటల్లో మాట్లాడుతున్న అధికారులు

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: ADONI.
O.S.NO.76/2020.

Between:
B.K.Chandrasekhar. ...Plaintiff.
V/s
Smt. Yenkamma and 3 others. ...Defendants.

SUMMONS TO DEFENDANTS

To
D.1. Smt. Yenkamma, W/o.Late Chinna Yenkappa, Hindu aged about 85 yrs,
D.2. V.Venkatesulu, S/o.Late Chinna Yenkappa, Hindu aged about 55 yrs,
D.3. V.Nagaraj, S/o.Late Chinna Yenkappa, Hindu aged about 51 yrs,
D.4. V.Prahallada, S/o.Late Chinna Yenkappa, Hindu aged about 48 yrs,
All are Resident of Door.No.6/350-62/2, T.G.L.Colony, ADONI-518301, Kumool-Dt.,

Whereas the above named Plaintiff filed above case for Specific performance against you. Hence take the summons, if you have got any objection for the above suit, you may appear before this Hon'ble Court on 17.04.2023, at 10.30 A.M. either in person or through an Advocate and file your objection. If you fail to do so, the suit will be decided ex-parte.

// BY ORDER OF THE COURT //
V.SRIRAMULU, B.Com., LL.B.,(Spl),
ADVOCATE FOR PLAINTIFF
ADONI.
Cell. No.9440244475.

శాసనసభలో వైసిపి ఎమ్మెల్యేల తీరు శోచనీయం


ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ఆలూరులో

- టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యేలు రౌడీలు, గూండాల్లా ప్రవరిస్తూ టిడిపికి చెందిన దళిత ఎమ్మెల్యే డాక్టర్ వీరాంజనేయులుపై దాడి చేయడం శోచనీయమని టిడిపి నాయకులు మండిపడ్డారు. సోమవారం టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు దయాసాగర్, కలీముల్లా, రంగస్వామి గౌడ్, మధుబాబు, తురేగల్ నజీర్ అహ్మద్, కొండయ్య చౌదరి, సుందర్‌రాజు పాల్గొన్నారు. **ఆదోని(రూరల్)**లోని టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. టిడిపి నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, సాంబగల్ ఫకృద్దీన్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకులు వడ్డెమాన్ గోపాల్, నారాయణపురం మాజీ సర్పంచి కారుమంచప్ప, శివయ్య స్వామి, బసవరాజు మాట్లాడారు. 'అసెంబ్లీ చరిత్రలో నేడు చీకటి రోజు' అని, ఒక ఎమ్మెల్యేపై దాడి ఘటన ఎప్పుడూ జరగలేదని తెలిపారు. **ఆలూరు** అంబేద్కర్ కూడలిలో నిరసన చేపట్టారు. టిడిపి మండల కన్వీనర్ అశోక్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర, నాయకులు భాస్కర్, కొమ్ము రామాంజి, నాగరాజు, శేఖర్, గూళ్యం రామాంజి, ఈరన్న, జిలాన్, సీనియర్ నాయకులు మహేష్, మసాలా జగన్, రాము యాదవ్, జగన్నాథ్, లక్ష్మీపతి, ఉరుకుంద, శివన్న, అంజినయ్య, హనుమప్ప పాల్గొన్నారు. **నందవరం**లో మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ మాధవరావు దేశాయి మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రభుతాన్ని ప్రశ్నించినందుకు టిడిపి ఎమ్మెల్యేలు వీర బాలాంజనేయులు, బుచ్చయ్య చౌదరిపై వైసిపి ఎమ్మెల్యేలు రౌడీల్లాగా వ్యవహరించి, దాడి చేయడం సమాజానికే సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీర బాలంజనేయులు, బుచ్చయ్య చౌదరిపై స్పీకర్ సాక్షిగా దాడి చేయడం సిగ్గుచేటన్నారు. అలాగే ఎల్ఎల్‌సి మాజీ డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షులు మాచాపురం ఖాసీం వలీ, ఎమ్మిగనూరు మండల మైనారిటీ అధ్యక్షులు కోటేకల్ ఖాజా, టిడిపి యువ నాయకులు సోగనూరు జగదీష్ మాట్లాడారు. నిరుద్యోగులు మంచి ఆలోచనలతో ఓటు వేశారని, నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు.


మాధవరావు దేశాయి


ఆదోనిలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు


నందవరంలో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు

జాతీయ హోదా కోసం ఐక్య ఉద్యమాలు

- సబ్ కలెక్టర్‌కు ఆర్‌సిసి వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు 'అప్పర్ భద్ర' మాదిరిగా జాతీయ హోదా ప్రకటించాలని ఆర్‌సిసి ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు చేపడతామని నాయకులు తెలిపారు. సోమవారం రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రాజెక్టుల సాధన పాదయాత్రను మండలంలోని పెద్ద హరివాణం నుంచి కన్వీనర్ ఆదినారాయణ జెండా ఊపి ప్రారంభించారు. 100 మందితో ప్రారంభమైన ఈ పాదయాత్ర ఇటిగళ్, సంతేకుడ్లూరు మీదుగా కొనసాగి సిరుగుప్ప క్రాస్, పైకొట్టాల, రాయనగర్, ఏరియా ఆస్పత్రి, భీమా సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జీ అర్జున్, సుధాకర్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, స్త్రీ విముక్తి రాష్ట్ర అధ్యక్షులు సుజ్ఞానమ్మ మాట్లాడారు. నిత్యం కరువు, వలసలతో వెనుకబడిన రాయలసీమలో నేటికీ పెండింగ్‌లో ఉన్న వేదవతి, ఆర్‌డిఎస్ కుడి కాలువ, నిర్మించాల్సిన గుండ్రేవుల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సిలకు పూర్తి కోటా నీటిని కేటాయించి, ఆ నీటిని సంపూర్ణంగా వినియోగించుకునే అవకాశాలు కల్పించాలని కోరారు. ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు రవి వర్మ, అనిల్, శాంత రాజు, పాండు, భాస్కర్, మహేంద్ర, శీను, రాయలసీమ కళావేదిక రామ్ చరణ్, స్త్రీ విముక్తి జిల్లా నాయకులు కళావతి పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్‌సిసి నాయకులు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 202/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
B. MAHENDRA KUMAR & Others **...Opponents**

1. B.Mahendra Kumar S/o.B.Maddileti Hindu aged about 34 years. Lab Technicion Kurnol Medical College . H.No:1-16,T.Gokulapadu Krishna Giri(m)Kurnool (Dt)
2. K.Mohan Adithya Prathap, S/o K.Srinivasulu Hindu aged about 46. years. Head Constable Dist.Spl Branch kurnool ID 2594 H.No:87-167,Madhavi Nagar Kurnool (Dt)
3. B.Narayana Swamy S/o B.Maddilethi Swamy Hindu aged about 41.Jr Asst In Inspector Factories Kurnool . H.No.5-526, Raithunagaram Nandyal Nandyal(Dt).
4. M.Rajesh S/o M.Kondalaiah Hindu aged about 34 Years.Sr Asst In Election RDO Office,Emp id 0928409 . H.No.4/84,Mala Street Snajeev Nagar Gudur (v)Kurnool(Dt).
5. T.Raveendranath Reddy S/o T.Maheswara Reddy Hindu aged about 36 Years.Business . H.No.2-67,T.Gokulapadu Krishnagiri (m) Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 201/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
K. VENKATA RAMUDU & Others **...Opponents**

1. K.Venkata Ramudu S/o.K.Balanna .Hindu aged about 34 years.Business. H.No:5- 96, Rama krishnapuram(v)Kodumuru(m)Kurnool (Dt)
2. K.Vijay Kumar, S/o K.Balanna Hindu aged about 33 years. Police Constable-3272 In Adoni 2 Town Police Station H.No: J-96, Rama krishnapuram(v) Kodumuru(m), Kurnool (Dt)
3. D.Chennaiah S/o. D.Chennaiah. Hindu aged about 35 Years.Police Constable-3391 In Nandhikotkur . H.No. 5-14,Military Colony Nandanapalle Kurnool(Dt).
4. P.Lakshma Naik S/o P.Dharma Naik , Hindu aged about 38 years. Police Constable-3441,Midthur H.No: 11-23,Bodduvanipalle (v) Orvkal(m) Kurnool(D.t).
5. B.Krishna S/o B.Rosanna , Hindu aged about 37 years. Police Constbale-3187 In C-Belgel H.No: 33-4,Mrremma Temple Nannur Kurnool(D.t).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 199/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
M. YENGAIAH & Others **...Opponents**

1. M.Yengaiah S/o.M.Adaiah Hindu aged about 69 years. RTD Employee. H.No:45-2a-l-1- 2,Ashok Nagar Kurnool (Dt)
2. P.Visweswara Rao, S/o P.Pichaiah Hindu aged about 45. years. S.G.T,M.P.P.S,Thippayapall(v)Orvakal(m) Kurnool H.No:49/50a,87f,17b,Laxmi Nagar Kurnool Kurnool (Dt)
3. S.Niyaamath Hidaya Tulla S/o.S.Ameer Jan . Muslim aged about 53 Years. Chiff Pharmasst South Central Railway . H.No. 91/4-9-5-8,Balaji nagar Kurnool Kurnool (Dt).
4. T.Mohiuddin Kahan S/o T.Asadullah Khan,Muslim aged about 58 years. C.S.Commercial Railway Kurnool H.No:52/184,Fort Kurnool Kurnool(D.t).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 195/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
J. RAMESH & Others **...Opponents**

1. J.Ramesh S/o.J.Mohan Hindu aged about 41 years.General Store . H.No:4- 70,Panchalingala(v)Kurnool(Dt)
2. J.Pratap, S/o J.Mohan Hindu aged about 37. years. Police Constable-3232,Kurnool H.No:4-70,Panchalingala(v)Kurnool Kurnool (Dt)
3. A.Shankaramma W/o Chinna Sunkanna Hindu aged about 52.Panchayat Secretary Veldurthy(M)Dhone . H.No.45-301S.A.P. Camp Sathyanagar,Kurnool(Dt).
4. D.Sawari S/o B.Dubanna Hindu aged about 54 Years.Track Man,Gadwal. H.No.45- 329,Labour Colony Kurnool(Dt).
5. B.Sunkanna S/o B.Megha Raju Hindu aged about 35 Years.Police Constable. H.No.3- 250,Panchalingala Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 162/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
T. LINGA SWAMY & Others **...Opponents**

1. T.Linga swamy S/o. T.Linganna, Hindu, aged about 47 years, School Asst English ZPHS, Venkatapuram(V), Atmakur(M), Kurnool. resident of H.No:1-34- 10-15, Thayaveedi, Atmakur(M), Kurniool District.
2. P.Noorulla S/O. P.MD.Yusuf, Hindu, aged about 37 years, School Asst (P.S) ZPH School, Venkatapuram(V), Atmakur(M), Kurnool. resident of H.No.1-110, Dhudyala(V), Kurniool District.
3. P.Rameswara Reddy S/O. P.Bala Venkata Reddy, Hindu, aged about 47 years, School Asst English ZPHS, Venkatapuram(V), Atmakur(M), Kurnool resident of H.No.8-37-1-A, Reddygari Street, Atmakur(M), Kurnool District.
4. K.Guna Sekhar Babu S/O. K.Seshaiah Setty Hindu, aged about 52 years, Kapil Chits(Hyd) Pvt Ltd Agent. resident of H.No.Appaparavu Street, Atakur(V & M), Kurnool District.
5. S.Chinna LInganna S/O. S.Linganna, Hindu, aged about 50 years, SG Teacher, MPP School Gareeb Nagar, Atmakur(V), Kurnool. resident of H.No.4-93, S.C Colony, Kotharamapuram(V), Atmakur(M), Kurnool District.

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 189 /2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
A.KARTEEK & Others **...Opponents**

1. A.Karteek, S/o.A.Venkateswara Rao. Hindu aged about 30 years.Flot No:102-A, Model Apartments, Gayatri Estate, Kurnool(Dt).
2. K.Ramanamma, W/o. S.Kondal Rao. Hindu aged about 58 Years. Head nurse , Govt General Hospital, Kurnool. Plot.No:-102, Model Apartment, Gayathri Estate, Kurnool(Dt).
3. C.Sree Gowri, W/o. B.Benhar, Hindu aged about 54 Years. Head nurse , Govt General Hospital, Kurnool. H.No:-87-1098-D1-A, 4th Class Colony, Ganesh Nagar-II, Kurnool(Dt).
4. B.Gracemma, W/o. G.Bhagavan Prasad Babu, Hindu aged about 57 Years. Head nurse , Govt General Hospital, Kurnool. H.No:51-964, seetharam Nagar, near pump house, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 40/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
P. LAKSHMIDEVI & Others **...Opponents**

1. P.Lakshmi Devi, W/o. P.Brahmananda Reddy, Hindu, Aged About 37 Years. H.No:43/135c, NR Peta,Kurnool(Dt).
2. M.Rathanga Pani Reddy, s/o. M.Kodandaram Reddy, Hindu, Aged About 59 Years. Bussiness. H.No:43/135C, Mani kanta Weighing, Nr Peta, Kurnool(Dt).
3. G.Prabhakar S/o. G.Samanna Hindu, aged about 52 years, Lab Texch Gr-2, Kurnool Medical College, Kurnool. H.No.183/27-17, Shareen Nagar, B-Camp, Kurnool(Dt).
4. B.Ravi Kumar s/o. B.Ragaiah, Hindu, aged about 47 years, H.No:49-50A-87C, Lakshmi Nagar, Kurnool(Dt).
5. P.Brahmananda Reddy s/o. P.Devendra Reddy, Hindu, aged about 38 years, H.No:5-141/28, Teachers Colony, Ieeja MahaboobNagar(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 207/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer **.... Disputant**
And
V. THIKKASWAMY ACHARY & Others **...Opponents**

1. V.Thikkaswamy Achary S/o.V.Eranna Achary Hindu aged about 35 years. Carpenter Shop. H.No: 4-47,Pothi Doddi Peapally (m)Kurnool(Dt)
2. K.M.Nagalingaiah, S/o K.M.Buchenna Hindu aged about 55. years. A.P.S.R.T.C,Driver,Yemmiganur H.No: 1-1-aD5,K.V,Bhaskar Nagar Kodumur Kurnool (Dt)
3. V.Siddaiah S/o.V.Lakshmaiah . Hindu aged about 58 Years. A.P.S.R.T.C, Condector Adoni . H.No. 3-236,BC-Colony Peddamariveedu Kurnool(Dt).
4. V.Rama Devi W/o.V.Siddaiah Hindu aged about 48 years. House Wife H.No:3-236,BCColony Peddamarriveedu Gonegandla (m)YemmiganurKurnool(D.t).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 03-04-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

Place: Kurnool.
Date: 17-03-2023.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

ప్రజాశక్తి
మంగళవారం 21 మార్చి 2023
5
నంద్యాల



అక్రమ అరెస్టులపై అంగన్వాడీలు కన్నెర్ర

- సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం
- జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకోలు, నిరసనలు


నంద్యాల మున్సిపల్ కార్యాలయం ముందు రాస్తారోకో చేస్తున్న అంగన్వాడీ వర్కరుల, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి, నంద్యాల కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళనివ్వకుండా అడ్డుకొని అరెస్టులు చేయడంపై అంగన్వాడీ కార్యకర్తలు కన్నెర్ర చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తే ఎక్కడికక్కడ అంగన్వాడీలను, సిఐటియు నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. జీవో 1ను తెచ్చి ఉద్యమాలను అణిచి వేయాలని చూడటం సిఎం అవివేకమన్నారు. వెంటనే జీవో 1ని రద్దు చేయాలని, అంగన్వాడీ వర్కర్లకు పనికి తగ్గట్టు వేతనాలు పెంచలని డిమాండ్ చేశారు. ఫేసియల్ హాజరు వలన తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని, తక్షణమే ఈ విధానానికి స్వస్తి చెప్పాలన్నారు. అంగన్వాడీలపై పనిబారం తగ్గించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేయని పక్షంలో రాబోయే కాలంలో అంగన్వాడీలు, స్కీం వర్కర్లు, ఉద్యోగుల వ్యతిరేకతను వైసిపి ప్రభుత్వం మూటగట్టు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రాస్తా రోకోలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, అంగన్వాడీ కార్యకర్తలు జమ్రుద్ బేగం, అరుణ సరస్వతి, నాగేశ్వరి, కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాణ్యం : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెంకటమ్మ పేర్కొన్నారు. చలో విజయవాడ వెళు తున్న అంగన్వాడీ **(మిగతా 6వ పేజీలో...)**

జలం.. గరళం..

- నిబంధనలకు నీళ్లొదిలి నీటి వ్యాపారం ప్రశ్నార్థకంగా ప్రజల ఆరోగ్యం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఆరోగ్యం పేరిట జనుల గొంతులో గరళం నింపేస్తున్నారు. నిబంధనలకు నీళ్లొదిలిన నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకప్పుడు బావులు, చెరువులు, నదుల్లో నీటిని తాగటానికి వినియోగించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేవారు. ప్రస్తుతం కాలం మారి మినరల్ వాటర్ పేరుతో నీటి అక్రమాలు కనీవినీ ఎరుగని రీతిలో ఊపందుకున్నాయి. ప్రైవేటు కేంద్రాల నిర్వాహకులు శుద్ధి నీటి పేరుతో కాసుల వేటలో నిమగ్నమయ్యారు. ఫలితంగా ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది....

మంచినీటి విక్రయాలపై కేంద్రం పలు నిబంధనలు విధించింది. పంచాయతీ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ఎంఎస్ఎంఈ సంస్థగా రిజిస్టర్ చేసుకోవాలి. వివిధ శాఖల అనుమతులు తప్ప నిసరిగా ఉండాలి. ఆ తర్వాత శుద్ధి చేసి అధికారికంగా విక్రయించాలి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా జరుగుతోంది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో కేవలం పదుల సంఖ్యలో నీటి శుద్ధి కేంద్రాలకు అనుమతులు ఉన్నాయి. అనధికారికంగా వేలాది మంది ఈ వ్యాపారం చేస్తున్నారు. ఇంట్లోనే బోర్డు వేయించి ఆర్ఓ యంత్రం ఏర్పాటు చేసుకుని విడిగా విక్రయాలు చేస్తున్నారు. ఇలాంటివి మూడు వేలకు పైగా ఉంటాయని అంచనా, అయినా



ఎక్కడా తనిఖీలు కనిపించడం లేదు. ఎలాంటి అనుమతుల్లేకుండా యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏటా రూ.100 కోట్లకు పైగా మంచి నీటి వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. ఒక్క కర్నూలు నగర పరిధిలో ఏటా రూ.20 కోట్లకు పైగా శుద్ధ జలం పేరుతో విక్రయాలు సాగుతున్నాయి. చాలా చోట్ల అనుమతులు తీసుకోకుండానే ఇష్టానుసారంగా నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇది గ్రామాలకూ విస్తరించింది. ఎవరూ పట్టించుకోకపోవడంతో బోర్లు వేసి పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండానే డబ్బాల్లో నింపి అమ్మేస్తున్నారు. 20 లీటర్ల డబ్బాకు రూ.10 నుంచి రూ. 30 వరకు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ శాఖ అధికారులు పట్టించుకోడం లేదు. బహిరంగంగా బోర్డులు పెట్టి మరీ అమ్మకాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు ఒకటి, రెండు శాఖల నుంచి అనుమతులు తీసుకుంటున్నారు. వాస్తవానికి అలా చేసిన వారి వివరాలను మిగిలిన శాఖలకు అందించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.

కైలాస వాహనంపై స్వామి, అమ్మవార్లు

- మహా దుర్గా అలంకారంలో అమ్మవారు
- కన్నడిగులతో కిక్కిరిసిన శ్రీశైల క్షేత్రం

ప్రజాశక్తి - శ్రీశైలం

ఉగాది పర్వదిన పురస్కరించుకొని శ్రీశైలక్షేత్రంలో జరుగుతున్న ఉగాది మహోత్సవాలలో సోమవారం నాడు కైలాస వాహనంపై స్వామి అమ్మవార్లు, మహాదుర్గ అలంకారంలో అమ్మవారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలలో రెండవ రోజున స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల కన్నడ నృత్య ప్రదర్శనలు, విద్యుత్ దీపాలం కరణలు, వేదమంత్రాల మధ్య ఆలయ ప్రధాన రాజగోపురం గుండా ప్రధాన వీధుల్లోకి ప్రవేశింపజేశారు. ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.


కైలాస వాహనంపై స్వామి అమ్మవార్లు, మహా దుర్గ అలంకారంలో అమ్మవారు

కన్నడిగులతో కిక్కిరిసిన శ్రీశైల క్షేత్రం

భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు శ్రీశైల క్షేత్రం కన్నడ భక్తులతో కిక్కిరిసిపోయింది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా అధికంగా భక్తులు పాదయాత్ర, ప్రత్యేక వాహనాల ద్వారా శ్రీశైలం చేరుకున్నారు. ఎండ అధికంగా ఉన్నప్పటికీ అటవీ ప్రాంతంలో చిన్నపిల్లలు, వృద్ధులు అని తేడా లేకుండా శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవారిని దర్శించుకుంటు న్నారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో నాగాలూటీ, పెద్ద చెరువు, దామర్లకుంట, భీమునికొలను, కైలాస ద్వారా హటకేశ్వర ంలలో వీలైనన్ని చోట్ల సేద తీరేందుకు సామియాలు, చలువ పందిళ్ళు, మంచినీటి, విద్యుత్ దీపాల సౌకర్యం ఏర్పాటు చేశారు. మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడం వలన శ్రీశైల క్షేత్రంలోని మైదాన ప్రాంతాలు, బృందావనాలు, ఖాళీ స్థలాలు భక్తులతో నిండిపోయాయి. ప్రధాన వీధులన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. వ్యాపార దుకాణాలను కూడా భక్తులతో నిండిపోయాయి. స్వామివారి అలంకార దర్శనానికి కూడా అధిక సమయం పడుతుందని భక్తులు తెలిపారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీరు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లడ్డు ప్రసాదాలను కూడా భక్తులు అడిగిన అన్ని ఇచ్చేందుకు సిద్ధం చేయడం జరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు. చైత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిదాకారాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం కార్యాలయ సిబ్బందికి కూడా ప్రత్యేక డ్యూటీలు కేటాయించడం జరిగిందని అధికారులు తెలిపారు.

క్షేత్రం ఆవరణంలో భక్తుల రద్దీ


అదానికి అప్పనంగా దేశ సంపద

- దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం : సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూరు

దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానికి దోచిపెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ విమర్శించారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్క్‌లో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై సదస్సు నిర్వహించారు. సిపిఎం నాయకులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని ఆస్తులు 56 వేల కోట్ల నుండి 16 లక్షల కోట్లకు పెరిగాయని అన్నారు. ప్రపంచ ధనవంతుల జాబితాలో 609వ స్థానంలో ఉన్న ఆదాని 2022 నాటికి ఏకంగా రెండో స్థానానికి చేరుకున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రకృతి వనరులైన భూమి, నీరు, గాలి, సూర్యరశ్మి, బొగ్గు గనులు, అడవులు, విద్యుత్తు, చమురు, గ్యాస్ పంపిణీ, వంట నూనెలు, విద్య, రియల్ ఎస్టేట్ తదితర వనరులన్నీ దోచిపెడుతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్తు, నిత్యావసర సరుకుల ధరలు నాలుగింతలు పెంచారని చెప్పారు. గత పాలకులు 60 సంవత్సరాల్లో రూ. 56 లక్షల కోట్లు తప్పులు చేస్తే నరేంద్ర మోడీ 9 సంవత్సరాల కాలంలో రూ. కోటి 20 లక్షలు కోట్లు అప్పులు చేశారని అన్నారు. ప్రజల ద్వారా దోచుకున్న డబ్బును ప్రతిపక్ష పార్టీల ఎంపీలను, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, ప్రభుత్వాలను కూల్చడం చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైల్లోకి పంపడం వారికి పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మత రాజకీయాలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, ప్రజా సంఘాల నాయకులు ఫకీర్ సాహెబ్, గోపాల కృష్ణ, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, రామకృష్ణ, మద్దిలేటి, లింగస్వామి, కరుణ, సంపంగి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగన్న, సోడా బిబి, రామిరెడ్డి, మౌలాబి, రాము, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

చిరు ధాన్యాలతో ఆరోగ్యం పదిలం

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అత్యధిక పోషక విలువలు గల చిరు ధాన్యాలను ఆహారంలో తీసుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ప్రజలకు సూచించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలు ప్రాంగణంలో అంతర్జాతీయ చిరు ధాన్యాల మహోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఐసిడిఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించారు. సంబంధిత రైతులతో పంట ఉత్పత్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతి తక్కువ వర్షపాతంతో అధిక ఉత్పత్తులనిచ్చే అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నేటి కలుషిత ప్రపంచంలో కల్తీ ఆహార పదార్థాలు తీసుకోవడం వలన అనేక మంది రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా చిరు ధాన్యాల వాడకం అధికమౌతున్న నేపథ్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున రైతుల్లో అవగాహన కల్పించి, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలోనే కాక మండల స్థాయిల్లో కూడా చిరు ధాన్యాల ఉత్పత్తులపై స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. చిరు ధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు మహిళా సంఘాలు తయారు చేసిన చిరుధాన్యాల ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ పుల్లయ్య, డిఆర్‌డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను తిలకిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్



నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

28న బార్ అసోసియేషన్ ఎన్నిక

- సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ రెడ్డి ప్యానల్ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్‌కు ఈనెల 28న ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 20, 21న నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్‌లో మొత్తం 128 మంది ఓటర్లు ఉండగా అందులో రెండు ఓట్లను వివిధ కారణాలతో తొలగించారు. ప్రస్తుతం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్న సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ రెడ్డి ప్యానెల్ సోమవారం నామినేషన్ దాఖలు చేసింది. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా సూర్య నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీగా అంబటి గోపాల్ రెడ్డి, కోశాధికారిగా నేరెళ్ల మురళీ మోహన్, లేడీ రిప్రజెంటివ్‌గా రమాదేవిలు సూర్యనారాయణ రెడ్డి ప్యానల్ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే ఐదుసార్లు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉన్న సూర్యనారాయణ రెడ్డి ఆరోసారి ప్రెసిడెంట్‌గా బరిలోకి దిగనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి 40 మంది బార్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నీలకంఠేశ్వరం, మహబూబ్ బాషా, ప్రభాకర్, న్యాయవాదులు భూమా జగన్నాథరెడ్డి, లలిత, ఉమాదేవి, షాహినా బేగంలు పాల్గొన్నారు.

ఎంపిపిని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండల అధ్యక్షుడు చల్ల రాజశేఖర్ రెడ్డి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి రావడంతో సోమవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్లా రాజశేఖర్ రెడ్డి సేవలు పార్టీకి ఎంతో అవసరమన్నారు. అనంతరం దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్ల విగ్నేశ్వర్ రెడ్డిని, చల్లా విజయభాస్కర్ రెడ్డిని కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బనగానపల్లి సిఐ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఎంపిపి చల్ల రాజశేఖర్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

గొర్రెల కాపరి ఆంజనేయులు కుటుంబానికి

రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల : శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రాచకుంట్ల ఆంజనేయులు(45) కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గోవిందు, ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో మృతుని కుటుంబాన్ని వారు పరామర్శించారు. అనంతరం నంద్యాల జిల్లా కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 16న రాత్రి 9 గంటలకు సిరివెళ్ల చెరువు దగ్గర పిడుగు పడి ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడని, అతనితోపాటు వీరయ్యగారి శంకర్, అంగడి విశ్వనాథ్, సొరకాయల సాయికుమార్, స్పందన బోయిన మద్దిలేటి, సుభాన్‌లు తీవ్రగాయాలపాలై నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆంజనేయులుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారని చెప్పారు. 50 గొర్రెలు మతి చెందాయని, మరో 30 గొర్రెలు పిడుగుపాటు నుండి కోలుకోలేక ఉన్నాయని తెలిపారు. కావున కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులు మానవత్వ దృక్పథంతో ఆంజనేయులు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే ఆంజనేయులు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ బ్యాంకుల నుండి ఆంజనేయులు కుటుంబం తీసుకున్న అప్పులను రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఎన్సిడిసి రుణ పథకం ద్వారా షూరిటీ లేకుండా ఆంజనేయులు కుటుంబానికి 100 గొర్రెలు మంజూరు చేయాలన్నారు. పిడుగుపాటుకు గురైన మిగిలిన ఐదు మంది గొర్రెల పెంపక దారులకు ఎన్సీడీసీ ద్వారా పూర్తి సబ్సిడీతో రుణాలను మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు శివ, గొర్రెల పెంపకం దారులు శంకర్, విశ్వనాథ్, సాయికుమార్, మద్దిలేటి పాల్గొన్నారు.


ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

విఓఎలకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని విఒఏ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక బొమ్మల సత్రం సెంటర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం డిఆర్‌డిఏ పీడీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు విఓఎల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.సోమన్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం, ఎపి వివోఏల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎ.తిరుపతయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్‌లు పాల్గొని మాట్లాడారు. వివోఎలకు అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. వివోఎల మెర్జ్‌ను వెంటనే ఆపాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు వెంటనే నెరవేర్చకుంటే వివోఏలు చలో విజయవాడకు వేలాదిగా తరలివచ్చి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వివోఏల సంఘం జిల్లా నాయకులు భాస్కర్, శంకరయ్య, పుల్లయ్య, అల్లీపీర, రామ్ మద్దిలేటి, శ్రీను, తిరుపతయ్య, నాగవర్ధన్, అప్ప, వివోఏలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, విఒఎలు

ఉన్నతమైన విద్యనందించడమే లక్ష్యం

- గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత పి.దస్తగిరి రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నతమైన విద్యార్థులను దేశానికి అందించడమే శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల లక్ష్యమని శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, డైరెక్టర్లు పి.మౌలాలి రెడ్డి, పి. షావల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైన విద్యార్థులను తయారు చేసేందుకే శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను నెలకొల్పామని తెలిపారు. క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకునే లక్ష్యంగా బోధన సాగిస్తున్నామన్నారు. ఉన్నత విద్యాభివృద్ధికి పదో తరగతి కీలకమని అన్నారు. విద్యలో శాశ్వతమైన పునాదులు వేసేందుకే నిబద్ధత నిజాయితీ కలిగిన విద్యను విద్యార్థులకు అందజేస్తున్నామని వివరించారు. పి.షావల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్-ఎస్‌సి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఉపాధ్యాయులు బోధించిన అంశాలను చక్కగా చదవాలన్నారు. 2023 ఎస్ఎస్సి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక క్రమాలు ఆకట్టుకున్నాయి. పలు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.



విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

రోడ్డుపై విరిగిపడ్డ చెట్టు

- రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని బి నాగిరెడ్డిపల్లె-పేరూరు ప్రధాన రహదారిలో తుమ్మ చెట్టు విరిగి రోడ్డుపై పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు, గాలులకు తుమ్మచెట్టు రోడ్డుపై విరిగిపడింది. ఈ రహదారిలో నిత్యం రైతులు తమ పంట పొలాలకు ఎద్దుల బండ్లు, మోటార్ సైకిళ్లు, ట్రాక్టర్లు, ఆటోల ద్వారా వెళ్తుంటారు. చెట్టు విరిగి పడి నాలుగు రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఎవరూ తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై విరిగి పడిన తుమ్మ చెట్టును తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

గుండెపోటుతో తలారీ మృతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఉయ్యాలవాడ మండలం మాయలూరు గ్రామానికి చెందిన తలారి వెంకటేశ్వర్లు ఆదివారం గుండెపోటుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని నివాళులు అర్పించారు.

దంత సమస్యలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పాణ్యం

ప్రపంచ నోటి దినోత్సవం సందర్భంగా పాణ్యంలో ప్రభుత్వాసుపత్రి దంత వైద్యుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎం ఆరోగ్య మిత్ర బృందంతో దంత సమస్యలపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆహారపు అలవాట్లు, వేగ వంతమైన జీవితంలో ప్రజలు చిన్న చిన్న అనారోగ్యాలు వసేత జాగ్రత్తలు తీసుకోకుండా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అలాంటి నిర్లక్ష్య ధోరణి వదిలి సంపూర్ణ ఆరోగ్య విషయాలపై దృష్టి పెట్టాలని, దంత సమస్యల పట్ల అవగాహన కలిగి డాక్టర్‌ను సంప్రదిస్తూ వుండాలని అన్నారు.

తైక్వాండో నేషనల్ పోటీలకు నంద్యాల విద్యార్థిని

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాలలోని నూనెపల్లికి చెందిన విద్యార్థిని జనని తైక్వాండో నేషనల్ పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా విద్యార్థినిని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు శివ శంకర్ యాదవ్, అజ్మీర్, ఋపాకర్, టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, చాంద్ బాషా, జాకీర్‌లు సోమవారం అభినందించారు.


విద్యార్థినిని అభినందిస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

శ్రీరామ్ నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలో నెలకొన్న వీధిలైట్ల, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం కార్యదర్శి నక్కిశ్రీకాంత్,సీపీఎం శ్రీరామ నగర్ శాఖ కార్యదర్శి షేమిమ్ బేగంలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వేంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామ నగర్ కాలనీలో సరఫరా చేస్తున్న తాగునీరు తెల్లవారుజామున 2గంటల నుంచి 3గంటల మధ్య రావడంతో కాలనీ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొద్ది రోజుల్లో ముస్లిం సోదరీ సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ నెల ఉపవాసాల రోజులు ఉన్నాయని,ఈ విధంగా తెల్లవారుజామున నీరు సరఫరా చేయడం వల్ల ఏ విధంగా వారు ఉపవాసం దీక్షలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలో సిసి రోడ్లు, వీధి దీపాలు లేక కాలనీలోని కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విజయ్,ఐద్వా పట్టణ అధ్యక్షురాలు గౌసియా, శ్రీరామ నగర్ కాలనీ వాసులు ముంతాజ్ బేగం,మా దేవి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం, సిఐటియు నాయకులు అన్నారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, రైతు సంఘం నాయకుడు రామచంద్రుడు, డివైఎఫ్ఐ నాయకులు రాజేష్, వ్యవసాయం కార్మిక సంఘం అధ్యక్షుడు సుబ్బారాయుడు, కార్యదర్శి డేవిడ్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం రాజ్యానికి వ్యతిరేకంగా రజాకర్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయిధ పోరాటంలో పాల్గొన్న మల్లు స్వరాజ్యం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు యోధురాలుగా జీవించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.



క్షయవ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం కీట్స్ పంపిణీ


పౌష్టికాహారం కీట్స్ అందిస్తున్న వైద్యులు మొహమ్మద్ బేగ్

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అవరణంలో క్షయవ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం కీట్లను అందజేశారు. మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైద్యాధికారి మొహమ్మద్ బేగ్ చేతుల మీదుగా కీట్స్ అందించారు. క్షయవ్యాధి గ్రస్థులు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా 6 నెలలు మందులు వేసుకోవాలని, 6నెలల చికిత్సా కాలంలో మొదటి 2నెలల తర్వాత, పూర్తి అయ్యాక గళ్ళ పరీక్షలు చేయించాలని, దగ్గు వచ్చినప్పుడు వ్యాధి వ్యాప్తి చెందకుండా రుమాలు,మాస్క్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టిబి యూనిట్ టిబి సూపర్వైజర్ రవికుమార్, మస్థానయ్య, సౌజన్య వైద్య సిబ్బంది అంబికా, బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి : ఇఇ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలుగు గంగ ప్రాజెక్టు కింద రబీ సీజన్ సాగు చేసే రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలుగంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు చెట్టి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విబిఆర్ లో 4.847 టీఎంసీల నీరు ఉందని, తెలుగంగ మెయిన్ కెనాల్‌కు 1600 క్యూసెక్కులు, 1 ఎల్ తూము ద్వారా 30 క్యూసెక్కులు, 1 ఆర్ తూము ద్వారా 60 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. సీజన్‌లో పంట పొలాలు సంపూర్ణంగా పండించాలని, నీటిని వారాబంధి ద్వారా విడుదల చేస్తున్నామన్నారు.

పశువులకు టీకాలు మరవొద్దు

ప్రజాశక్తి - పాములపాడు

పశువులకు వ్యాధి రాకముందే నివారణ టీకాలు వేయించడమే మంచిదని ఎలాంటి అపోహలు లేకుండా టీకాలు తప్పనిసరిగా రైతులు వేయించుకోవాలని పాములపాడు ఇంఛార్జి పశు వైద్యాధికారి డా.భాస్కర్ తెలిపారు. తుమ్మలూర్ గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో ఎద్దులు, గేదెలు, దూడలకు ఉచిత టీకాలు వేశారు. పశువులకు వచ్చే వ్యాధి లక్షణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏహెచ్ఏ మధు, గోపాల మిత్ర, మున్వర్ బాషా పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం బ్రహ్మోత్సవాలను అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానం బ్రహ్మోత్సవాలపై మండలంలోని అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభాభిషేకంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ నెల 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నందవరం చౌడేశ్వరి దేవి రాయబారధి, జ్యోతి, రథ, వసంతోత్సవం ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. జ్యోతి మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జ్యోతి మహోత్సవం సందర్భంగా గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ శాఖ అధికారుల పాత్ర కీలకమని,ప్రతి అధికారి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతం చేయాలని ఆదేశించారు. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. భక్తుల రాకపోకలకు ఆర్టీసీ శాఖ ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. కార్యక్రమంలో నందవరం చౌడేశ్వరి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వర రెడ్డి, ఆలయ ఈవో వీఎల్ఎన్ రామానుజన్, ఎంపీడీవో శివరామయ్య, సీఐ సుబ్బరాయుడు, నందివర్గం ఎస్సై రామాంజనేయ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, విద్యుత్ రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ గజ్జప్ప, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.బి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

స్పందన సమస్యలకు పరిపూర్ణ పరిష్కారం చూపండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను తమ సొంత సమస్యలుగా భావించి సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిపూర్ణ పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ పుల్లయ్య, ఇతర జిల్లా ఉన్నతాధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును సీరియస్‌గా తీసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతిరోజు అరగంట సమయం స్పందన సమస్యలపై కేటాయించి దృష్టి సారిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి కంటెంట్ రాకుండా ఎప్పటికప్పుడు కౌంటర్ ఫైల్ చేయాలని ఎన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేసినప్పటికీ తాసిల్దార్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సీరియస్‌గా తీసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్లోని లీగల్ సెల్ నుండి కోర్టు కేసులకు సంబంధించి ఫాలోఅప్ చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ పుల్లయ్యకు సూచించారు. వార్తాపత్రికల్లో ప్రచురితమయిన వ్యతిరేక వార్తల క్లిప్పింగ్‌లపై వెంటనే స్పందించి రిజాయిన్డర్లు ఇవ్వాలని ఆదేశించారు.


స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

జ్ఞాననేత్ర అంధుల సంస్థకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - డోన్

జ్ఞాననేత్ర అంధుల సంస్థకు లక్ష రూపాయలు విరాళం అందించినట్లు డోన్ పాతపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డిలు తెలిపారు. సోమ వారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట డోన్ నందు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా, గూడూరు నందలి జ్ఞాననేత్ర అంధుల స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ శ్రీనివాస్, వారి మిత్రబృందంతో కలిసి గాన కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.లక్ష విరాళం అందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ అందులకు తమ పాఠశాల తరపున సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జ్ఞాననేత్ర అంధుల స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాము అనేక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నందు ఎన్నో ప్రోగ్రాములు నిర్వహించినా ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇవ్వలేదన్నారు. పద్మావ తమ్మ, ఎం వెంకట సుబ్బారెడ్డి,ప్రసాద్ రావు,లక్ష్మయ్య,శివ ప్రసాద్, లీలావత మ్మ, మిగిలిన ఉపాధ్యాయులు విద్యార్థులు తమకు సహాయం అందించడం లో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ తరుపున ఆరుమంది ఉపాధ్యాయిలకు, ఎక్కువ మొత్తంలో విరాళం అందించిన ఫారుక్ అనే విద్యార్థికి జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ గౌడ్,వెంకట రమణ,లక్ష్మి కాంతరెడ్డి, రమేష్, సుభాన్,సుబ్బారాయుడు, సురేష్, రాఘవేంద్ర, సంజీవరెడ్డి, ఆదినారాయణ, శివన్న, భారతి,శ్రీకళ,లీలావతమ్మ,రామ్మూర్తి,భూకాంత రెడ్డి, అల్లిపీరా, రాధ, మధుసూదన్ రెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు, లక్ష్మి ప్రభావతి,అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.



అందులకు లక్ష రూపాయల విరాళంను అందజేస్తున్న పాతపేట జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు



సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - పాములపాడు

వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల ఎంపియుపి ఉర్దూ పాఠశాల విద్యార్థుల కు ఆయుర్వేదిక్ డాక్టర్ వికేయం లావణ్య అవగాహన కల్పించారు. సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విద్యార్థులకు నిర్వహించారు. విద్యార్థులకు వేసవి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన జ్వరము, చెమట గుల్లలు, వడదెబ్బ, తలతిరగడం, వాంతులు, విరేచనాలు మొదలగు జబ్బు ల పట్ల జాగ్రత్తలను వివరించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మములో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు . బదరున్నీసా, పాఠశాల ఉపాధ్యాయులు నిజాముద్దీన్, వైద్యశాల సిబ్బంది, యం. రవి పాల్గొన్నారు.

పాస్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామం నివాసి క్రైస్తవ సంఘం పాస్టర్ గజ్జల పాల్ గోపాల్ కుటుంబానికి క్రైస్తవ పాస్టర్ అసోసియేషన్ తరపున రూ.41 వేలను ఆర్థిక అందజేశారు. పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు దాసన్న మాట్లాడుతూ పాస్టర్ గజ్జల పాల్ గోపాల్ మృతి అసోసియేషన్‌కి తీరని లోటు అని అన్నారు. దైవ సేవకులు ప్రసాద్, శేఖర్, ఆనంద్, జయరాజ్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి-డోన్

వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులను ఆదరించాలని హోసన్నా వృద్ధాశ్రమ నిర్వాహకులు జాన.జానాప్రభాకర్ అన్నారు. సోమవారం జానప్రభాకర్ మాట్లాడుతూ డోన్ పట్టణంలోని పాత పేటకు చెందిన అనిత, మాలతిలు కలిసి హోసన్న వృద్ధాశ్రమానికి చీరలు,సరుకులు అందించారని తెలిపారు. అనిత,మాలతి ఇద్దరు అక్క చెల్లెలు చదువుకుంటూ కొంత డబ్బు సమకూర్చుకొని తండ్రి పోలీసు ప్రసాద్ జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు, సరుకులు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో సునీల్, ఆశ్రమ సూపర్వైజర్ భారతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు చీరలు, సరకులను అందిస్తున్న అనిత,మాలతి

అనారోగ్యంతో విద్యార్థి మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల


సన్ని (ఫైల్)

అనారోగ్యంతో సన్ని (12) అనే విద్యార్థి మృతి చెందిన సంఘటన పగిడ్యాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల గ్రామానికి చెందిన చిన్న సురేష్, చెన్నమ్మల రెండవ కుమారుడు సన్ని పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. గతకొన్ని రోజులుగా అనారోగ్యానికి గురికావడంతో కర్నూలులోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేశారు. ఆరోగ్యం మెరుగు కావడతో డిశార్చి అయి ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చాడు. సోమవారం ఉన్నట్టుండి అనారోగ్యానికి గురై మృతి చెందాడు. కళ్ళ ముందే కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. విషయాన్ని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డికి వైసిపి నాయకులు చంద్రమౌళి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి మృతుడి కుటుంబానికి రూ 5వేలు ఆర్థిక సాయంను పగిడ్యాల సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, సుధాకర్, మధు,నాగన్న, ప్రసాద్, శివకుమార్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు మధుసుధన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ పీతంబరరెడ్డి, ఉపాధ్యాయులు సన్ని మృతదేహానికి పూలమాల వేసి నివాలర్పించి, మృతుడి కుటుంబ సభ్యులకు రూ 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. పెరుమాళ్ల జయన్న సన్ని మృత దేహనికి పూలమాల వేసి నివాలర్పించి, కుటుంబ సభ్యులకు రూ 3వేలు ఆర్థిక సహాయం అందించారు.


నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతున్న ఆర్‌టిసి కార్మికులు

కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

నల్ల బ్యాడ్జీలు ధరించి ఆర్‌టిసి కార్మికులు 12వ రోజు విధులకు హాజరు

ప్రజాశక్తి - డోన్

ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, న్యాయమైన కోరికలను తీర్చాలని ఎంప్లాయిస్ యూనియన్ డోన్ డిపో సెక్రటరీ ఐవిఆర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డోన్ డిపో నందు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 12వ రోజు నల్ల బ్యాడ్జిలు ధరించి ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డోన్ డిపో సెక్రటరీ ఐవిఆర్ రెడ్డి మాట్లాడుతూ 2022 అరియర్స్ ఇవ్వాలని, లీవ్ఎన్ క్యాష్‌మెంట్ ఇవ్వాలని, డిఏ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు యు. కామేశ్వరయ్య, పి. అలీసాహెబ్,నాగన్న,ఎం.శివ,ఏఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.


శిరివెళ్ల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం

సమృద్ధిగా దిగుబడులు, మద్దతు ధరలు : ఎంపిపి

ప్రజాశక్తి - శిరివెళ్ల

వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామగ్రామానా రైతులు పండించిన పంటల దిగుబడులు అధికంగా వచ్చాయని, రికార్డు స్థాయిలో మద్దతు ధర లభించడం, రెండవ పంటకు సైతం సమృద్ధిగా సాగు నీరు అందించడం వల్ల అన్నదాతల ఉత్సాహం నింగికి తాకిందని ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. సోమవారం శిరివెళ్లలోని రైతు భరోసా కేంద్రాన్ని, వ్యవసాయ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంవత్సరంలో తొలిసారిగా వచ్చిన ఉగాది అంటేనే రైతుల పండుగ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఆళ్లగడ్డ నియోజక వర్గంలో రైతాంగం మరింత ప్రగతిని సాధిస్తారనడంలో సందేహం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - బేతంచర్ల

మండల పరిధిలోని ఎం పెండేకల్లు గ్రామంలో వెలసిన రాములమ్మ గుడి నిర్మాణానికి 8 లక్షల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ముచ్చు రామక్క ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించారు. సర్పంచ్ రామక్క మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడి నిర్మాణ పనులను గ్రామ పెద్దలు, ప్రజలు సహకారంతో చేపడుతున్నామన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి -ప్యాపిలి

బ్రిటిష్ సామ్రాజ్య వాదుల గుండెలలో రైళ్లు పరిగెత్తించిన వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రతాప్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రాజుగురు, సుఖదేవ్ వారు వీర మరణం మార్చి 23 నాటికి 92 సంవత్సరంలోకి అవుతున్న సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ మండల కార్యాలయంలో వర్ధంతి సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ కిషోర్, మండల సమితి సభ్యులు వరప్రసాద్, పవన్, రాజేష్, మహేష్, మనోజ్ తదితరు విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులకు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించి విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ అధికారులను అభినందించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో స్పందన కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల తంతు భవిష్యత్తులో జరిగే ఎన్నికలకు రిహార్సల్‌గా ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

చంద్రబాబు మళ్లీ సిఎం కావడం ఖాయం

- మాజీ మంత్రి అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

చంద్రబాబు నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీమంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి మూడు స్థానాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీలు గెలుపొందిన సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులతో పాటు నియోజకవర్గాల ఇన్చార్జిలతో చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ మంత్రి అఖిలప్రియ హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డలో టిడిపి జెండా ఎగరేస్తామని ఆమె తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి అఖిలప్రియ

ఓబులంపల్లెలో చోరీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి అనంతరం గాజుల సద్దాం హుస్సేన్ ఇంటి వెనక గూటి గోడ పగలగొట్టి దొంగలు జొరబడి చోరీకి పాల్పడ్డారు. రూ. 80 వేలు నగదు, ఐదున్నర తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... సద్దాం హుస్సేన్ ఇంటికి తాళం వేసి తన భార్య సలిమాతో కలిసి సమీపంలో ఉన్న టీ అంగడి వద్ద రాత్రి నిద్రించారు. ఇంట్లో ఎవరూ లేరన్న విషయం తెలుసుకునన గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారం, నగదును దోచుకుపోయారు. పశువులకు మేత వేసేందుకు వెళ్లిన స్థానికులు బాబు, లక్ష్మిరెడ్డిలు గోడ పగిలి ఉండడం చూసి వెంటనే సమాచారాన్ని సద్దాంహుస్సేన్‌కు తెలిపారు. వారు వెంటనే ఇంటికి వెళ్లి చూడగా బీరువాలోని 80 వేల రూపాయల నగదు, ఐదున్నర తులాల బంగారం చోరికి గురైందని గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

అక్రమ అరెస్టులపై అంగన్వాడీలు కన్నెర్ర


ఆత్మకూరు: ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

(5వ పేజీ తరువాయి...) వర్కర్లను అక్రమ అరెస్టులకు నిరసనగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్ వాడీలు ధర్నా చేశారు. అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి వర్కర్లు సూర్య ప్రభావతి, ధనలక్ష్మి, హైమావతి, అపర్ణ, శైలజ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** అరెస్టులు నిర్బంధాలతో అంగన్వాడి వర్కర్ల ఉద్యమాన్ని ఆపలేరని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బనగానపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు రోజా రమణి పేర్కొన్నారు. అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. యూనియన్ సభ్యులు నాగ రవి కుమారి, అవుకు పర్వీన్, సుకన్య, బషీరున్ బి, అనసూయ, లక్ష్మి, నారాయణమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, ప్రమీలమ్మలు అన్నారు. చలో విజయవాడకు వెళ్లకుండా అంగన్వాడీ వర్కర్ల అక్రమ అరెస్టులకు నిరసనగా సిఐటియు ఆధ్వరయంలో సోమవారం పట్టణంలోని బస్టాండ్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే ఎక్కువగా వేతనాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం వెయ్యి రూపాయలు పెంచి అంగన్వాడీలకు సంక్షేమ పథకాలను దూరం చేశారన్నారు. రకరకాల యాప్ లతో అంగన్వాడీలపై పని బారాన్ని పెంచి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నా రు. జీవో నెంబర్ 1 తీసుకువచ్చి ప్రజలకు నిరసన తెలియజేసే హక్కును హరిస్తున్నారన్నారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం చర్చించి వాటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, చంద్రకళ, అరుణ, ప్రియాంక, అనసూయ, శ్రీదేవి, రవణమ్మ, రమాదేవి, సిఐటియు నాయకులు సురేంద్ర, మాబాష, గణపతి, మహమ్మద్ పాల్గొన్నారు.

- అంగన్వాడిల సమస్యలను పరిష్కారం చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొత్తపల్లి మండల నాయకు రాళ్లు శ్రీదేవి, నాగమణి, మంజులమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు నిరసనగా కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు యూనియన్ నాయకత్వం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, కృష్ణ, వేణమ్మ, శేషమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అంగన్వాడి కార్యకర్తలను పోలీసులు అరెస్టులు చేయడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఆర్. ఈశ్వరయ్య,సిఐటియు సీనియర్ నాయకులులు జి. వేణుగోపాల్ పేర్కొన్నారు. బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వైఎస్.గుల్జార్ బీ అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సంతోషమ్మ, నారాయణమ్మ,తులసి, లక్ష్మీదేవి, శివలక్ష్మి, పద్మావతి, నరసమ్మ,విజయమని, నాగేంద్రమ్మ,రమణమ్మ ఆశ వర్కర్లు నాగేంద్రమ్మ రమణమ్మ సిఐటియు నాయకులు రాజబాబు, రామకృష్ణ, తదితరులులు పాల్గొన్నారు. **ఆత్మకూరు:** మండలంలో సిఐటియు కార్యాలయం వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు హెల్పర్లు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. సిఐటియు కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు, సిఐటియు అధ్యక్షులు నాగ మోహన్, సిఐటియు ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు గౌరీ, జి రామతులసమ్మ, జి శ్యామలమ్మ, ఎన్ నాగ లచ్చుమ్మ, కే శోభారాణి, ఎం మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బేతంచెర్ల: ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు